# సిలువ:

మల్లాది –
మకృష్ణశాస్త్రి

'బెజవాడలో కన్నా, యిక్కడే ఎండలు ముదురుగా ఉన్నాయేం?' అన్నాడు. బస్సు కోసం ఆపసోపాలు పడుతూన్న ఆసామి!

'అవును బాబూ, మీకు అలాగే అనిపించవచ్చు!' అని నేను పరిహాసంగా అన్నాను; ఈ జవాబులో ఏముందో ఏమో, నాకైతే తోచలేదు కాని, ఆ పరాయివాడికి, భగభగ కోపం వచ్చేసింది: నా సరసను నిలువబోదమే మహాపాదిత్యమన్నంత దూకుడులో, కాళ్లు కాల్చుకుంటూ సాగిపోయినాడు

వెనకనుంచి కేక వేసి చెప్పదామనిపించింది:— 'ఆ పైన ఎక్కడా బస్సు ఆగేందుకు నోచుకోలేదయ్యా, రాయుడా!—నిజంగా నీకు ఎక్కవలసిన అగత్యమంటూ ఉంటే, అది నా సాన్నిధ్యంలోనే జరగాలి!'—అని! కాని, అపతలవాడి ముఖాన్ని [illegible] నెరగను. మాటవరుసకు పలుకరించకూడదు—అట్టే బెడిసినట్టు దూకుతున్నాడు. నా కెందుకు పోనీ, అని కథలోంచి పోనిచ్చాను.

పలుకరించితే, జవాబు చెప్పకపోతే ఓ తప్పు! మరీచికి పోయి, నోరు విప్పితే, అంతకన్నా బూతు! ఏదో పని కట్టుకుని పట్నంలో వచ్చి వ్రాలే, మనజాతితో అటుపాడడపా, నాకు యీ పోడిమి తప్పదంలేదు—అసలే మనవాళ్ళది ముక్కలకలను తలదన్నిన నిక్కాకతత్వం! అందులో యీ కారెకూడా సెగలు వెళ్ళేదాయెను—అంతకంటె మరేం లేదు.

వచ్చే బస్సు వస్తూంది—వడి తగ్గించి మళుపు తిరిగి, యిక్కడ ఎక్కేవాళ్లు ముందుకు రాకపోవడంతో, గేరు మార్చుకుంటూ దూకుతూంది! అక్కడ నేనొక్కణ్ణే—ఇంకో పిట్ట లేదు—నాకు అప్పట్లో బస్సు ఎక్కాలిసిన అగత్యం లేదు—ఎందుకు అక్కడ నిలుచున్నానో—నాకే తెలియదు.

'బాబూ!'

విని, నన్నే కాదనుకున్నాను.

'బాబూజీ!'

ఇంకా నీరసంగా వినిపించింది.

అలా సంభాషణకి అనుకొనిపోయి, కూలబడి ఉంది. కాలా నిస్రాణగా కనిపించింది, ఆ మనిషి—

ఆరిపోయిన పెదవులు తుడుచుకొని, మాటల గట్టే,—'మాది హైదరాబాద్ నాయనా!'

ఆ ఒక్కముక్క నా మనస్సులో పత్రికలన్నీ గిరగిరా తిరగవేస్తూంది—ఆ ఒక్క నిట్టూర్పు, మౌనంగా, జరిగిన గ్రంథమంతా పూసగా చదివి వినిపిస్తూంది.

'ఎక్కడికి వెళ్లాలమ్మా?' ఆ మనిషి వంచిన తల ఎత్తలేదు— ధూళిపారిన జుట్టు వడగాలి విసురులో.

"ఎక్కడికో—నడిసముద్రంలోకి" అని ఆక్రోశించింది. చేయి ఆసరా యిచ్చాను. తూలిపడకుండా, నడిపించుకుంటూ నేను తలదాచుకునే పంచకు చేర్చాను.

సంజెవేళ కావచ్చింది.

నేనూ నాలాటి సావాసగాళ్లూ కలిసి, సర్వసాధారణంగా, ఆ వేళప్పటినుంచీ అర్ధరాత్రిదాకా కాలవధువును కసి మసంగటం పరిపాటి— అందరం, మా ఆశ్రమ ప్రాంగణంనుంచే జైత్రయాత్రకు బయలుదేరుతాం.

మామూలువేళకు వాళ్లు వచ్చారు— ఎప్పుడూ తెరచిఉండే తలుపే కనుక, కేక వేయకుండా యకాయకి లోపలికి వచ్చేశారు.

నేను, గుమ్మంముందు అంగవస్త్రం పరచుకుని, మండిగానికి తల ఆన్చుకుని కునుకుతున్నాను. లోపల పక్కమీద ఆ అమ్మాయి, ఆదమరచి నిద్రపోతూంది.

ఒక్క చూపు విసిరి, అక్కడే ఆగిపోయినారు.

అందరి చూపుల్లోనూ కొంటెతనం ఉంది. అందులో ఒక్కడు కాస్త చొరవచేసి అడిగాడు, లోపలివేపుకు చూపుడుగా, కలవిసిరి, 'ఏం రా, బంధువులు వచ్చారా?' అని. నేను, నడ్డి నీలుగుడుగా 'ఊ!' అని మూలుగుతూ లేచికూర్చున్నాను.

'అయితే, యీ పూట కదలనన్న మాట!' అని వాళ్ళు మళ్ళీ వేగం పడుతున్నారు.

'కదలకపోతే, ఎలా గడుస్తుంది-ఒక్క అడుగు వెనకవచ్చి కలుసుకుంటాం, పదండి!' అని సాగనంపాను.

ఇక్కడ ఈ చిన్నది, ఇంకా ఇలాగే నిద్రపోతూంది, పాపం! పక్కయింటి అవ్వను కేక వేసి, నేను కదులుదామనుకుంటున్నాను- ఇంతలోకే, ఆ తల్లే వచ్చింది.

'వీధులోకి వెళుతున్నావల్లే ఉంది. పోయిరా! నే నుంటానులే. లేచిన తరువాత మళ్లీ గవంత ఫారకం చేయిస్తాను' నేను నిశ్చింతగా బయలుదేరాను.

నా కోసమే కనిపెట్టుకు కూర్చున్నారు మా వాళ్ళందరూ - నా కోసమంటే - నా ముఖారవింద సందర్శనానికి కాదు- నా చేత పలికించాలని- ఆ చిన్నది ఎవరో, నాకు ఎలాటి బంధువో, ఇక్కడికి ఎందుకు వచ్చిందో, ఇత్యాదయః వాళ్ళు అడగకముందే, నేను ఎత్తుకుని ఉన్నది ఉన్నట్టు చెప్పాను. విన్న ప్రతివాడూ, నా తెలివితక్కువతనానికి, ఆశ్చర్యపడటం ప్రత్యక్షంగా ప్రకటించాడు.

'దానిమాటలు నిజమని నమ్మకన్న మాట!'

'మనవాడిని ఇట్టే మస్కా కొట్టిందిరా!'

'ఈ మనిషిని ఆ నడుమ తెనాలిలో చూసినట్టు జ్ఞాపకం—'

'అక్కడ చేరాలు మందగిస్తే, ఇదో వంక పెట్టుకుని దేశంమీద పడుతున్నారు. నీ కెందుకురా యీ తగులాటం దాని దోవను పొమ్మను.'

'ఉంటే మాత్రం. నీ దగ్గర దోచుకునే దేముందిలే-పాతపుస్తకాలేగా-'

మా వాళ్ల శ్రీసూక్తుల్లో ఇవి కొన్ని మచ్చుకు

PANDYAN INSURANCE COMPANY LIMITED

పాండియన్ ఇన్స్యూరెన్సు
కంపెనీ, లిమిటెడ్.
(ఇండియాలో స్థాపితము)
అగ్ని. మోటారు. ప్రమాదముల భీమా
హెడ్డాఫీసు: మధుర
ఆంధ్రదేశములోని మా ఖాతాదారులు, ఏజంట్లు సౌకర్యముకొరకు
మా ప్రతినిధి
శ్రీ మన్యం రమణ, B. Sc.,
22/106, వెంకటేశ్వర రావు వీధి,
గవర్నరుపేట, విజయవాడలో,
మకాం చేసివున్నారని తెలుపుటకు సంతసించుచున్నాము.

గుర్తుంచుకున్నాను. నేను విని, అన్నింటికీ తల ఊగించాను. ఆకలివేళ దాకా అందరూ తలో కాస్తా హితోపదేశం చేసి, ఆ పూటకు ఛేటీ ముగించారు.

నాకు, వాళ్ళకు ఉన్నంత లోకజ్ఞానం, అనుభవం లేకపోవచ్చును. కాని, ఒక్క నమ్మకం మాత్రం ఉంది. లోకంలో ఎవడన్నా, [illegible] మాటానికి, ఆకలివేస్తూండగా, లేదని అబద్ధం ఆడవచ్చును కాని, ఎంత లోభిష్ఠ హీనుడైనా, కడుపునిండి కూర్చుని, మరో ఎందుకైనా కక్కుర్తి పడబోవును గాని, ఆకలిగా ఉందని అంగలార్చడు- పైగా ఇంకో ముఖ్యవిషయం ఏమంటే- నిస్త్రాణ నవరసాల్లోవీ కాదు- అందుచేత భరతాచార్యుడు దిగివచ్చినా, దాన్ని నిజరంగా అభినయించడం తరం కాదు.

ఆ చిన్నది ఎవరైతే నాకేం, ఏ ఊరైతే మనకేం? నోమవచ్చి సొమ్మసిల్లింది. నేనల్లా యింటికి చేర్చాను, అంతే, ఆ తరువాత ఆలనా పాలనా అంతా ఆ అవ్వే!

నేను యింటికి వెళ్ళేటప్పటికి అవ్వా, ఆ చిన్నదీ, కూర్చుని ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు. అవ్వ, గోడకు జేరగిలి కూర్చున్నది. ఆ చిన్నది, అవ్వకడుపులో తలపెట్టుకుని పడుకుంది. అవ్వ, చిన్నది చెప్పేదంతా ఆలకిస్తూ, ఆ కాలంవాళ్ళకే అనువైన ఆపేక్షతో- 'ఎన్ని అగచాట్లు పడ్డావే నా తల్లీ!' అని అనుకుంటూంది.

నన్ను చూడగానే 'వచ్చావా నాయనా!' అన్నట్లు అవ్వ గొంతు సవరించుకున్నది. ఆ చిన్నది, కలవరపాటుతో లేచి కూర్చోబోయింది. కాని అవ్వ సందిట పొదిగి పట్టుకుని, అనునయంతో 'నీవు లేవాలటే తల్లీ!' అని బుజ్జగించింది.

వేసంకాలంలో సాధారణంగా యింటి ముందు పొగడచెట్టుక్రింద పడుకొంటూ వుంటాను. నేను యెంత కానిదేశంలో వున్నా వీలైనప్పుడల్లా తీర్చుకునే ముచ్చట ఇదొక్కటే. ఎక్కడ ఎంత ఫాన్నలకాలినా, పొగడచెట్టునీడను వెల్లకిల పడుకుంటేనే నా కళ్ళకది అనుభూతమవుతుంది. పొగడపూవులంటే నాకు యెందుకంతా ప్రేమో— కొంతమంది స్నేహితులు చిలవలు పలవలుగా కథలు కల్పించారు— నాకు నిజానికి అవంటే అంత ప్రీతి...

ఏతావతా నే చెప్పొచ్చిందేమిటంటే, పొగడచెట్టు క్రింద అవ్వ తనకూ చిన్నదానికీ పక్క వేసి, నాకు అక్కడ చోటు లేకుండా చేసింది. చాల సంతోషించాను.

చిన్నది నిద్రపోయిన తరువాత అవ్వ నాదగ్గర కొచ్చి కూర్చున్నది; వచ్చి కూర్చుంటూనే 'పసికాయ యెన్నికష్టాలు పడిందిరా నాయనా!' అంటూనే ఒక్క గుక్కలో తాను విన్న కథంతా చెప్పింది.

'నిన్న మొన్నటిదాకా ఆ చిన్నది దాన్ని చేసుకున్నవాడు, గౌరవంగా యేదో కలో గంజో తాగుతూ, వున్న కొండ్ర సాగుచేసుకుంటూ, సుఖంగానే వుంటూ వచ్చారు; ఇంతలో వుట్టువుడియంగా ఆ రాజ్యం అంతటా నానా భీభత్సా



ఆ చెలరేగటం, దాంతో యెక్కడివాళ్ళక్కడ తింటారు కావటం—వీళ్లుకూడ అందరితోపాటు వూరు వదలిపెట్టి, దక్కిన మూట ముల్లెతో ఒటు కర్నూలుమీదుగా పట్నం చేరుకున్నారు. దక్షిణాన యేదో వూళ్ళో వీళ్ల దాయాదులు రైల్వే ఇలా కాను వున్నారట. అక్కడకే చేరుకుందామని, యేదో రెక్కల కష్టం చేసుకుని పొట్టపోసుకుందామని, వీళ్ళ వూహ.



రైలుదిగ్గానే, యిక్కడ వీళ్ళను ఎందుకో పోలీసు లటకాయించారు. వాళ్ళకేం తోచిందో, ఆ చిన్నవాణ్ణి అడిగి వాళ్ళమాట వీళ్ళకి వీళ్ళ మాట వాళ్ళకి తెలియక, మొండిగా మోటారులో యెక్కించుకుని తీసుకెళ్లారు; అదేమిటో అర్థం కాక, ఈ చిన్నది లబలబలాడింది కాని దాని గోడు యెవ్వరు వినిపించుకోలేదు. అక్కడినుంచి దిక్కు మొక్కు తెలీకుండా పోయేందుకూ లేక, నడిచింది నడిచి, ఇక్కడ వచ్చి కూలబడ్డది. నీ కంటపడ్డది—'

వినగా వినగా నాకు, మనస్సులో అపుకోలేనంత దుఃఖం వచ్చింది. ప్రతి నిత్యమూ పత్రికల్లో ఆ పరగణాలో జరిగే హింసలు వైనాలు కంటున్నాము; కాని కళ్లయెదురుగుండా అందులో శతాంశమైనా పడితే కాని యెవరికి చీమకుట్టినట్లుండదేమో—

'ఆ చిన్నవాడు యేమైనాడో కనుక్కొని వాళ్ళిద్దరిని ఓ గట్టెక్కించరాదా నాయనా!' అంది అవ్వ. నేనూ ఆ వూహతోనే నిద్రపోయినాను.

ఆ చిన్నది నిన్నటికన్న ఇవాళ కొంచెము తేరుకుంది. నేను, అవ్వ అంతా చెప్పిందని-మీ వుభయులకు వచ్చిన భయమేమీ లేదు అతడి యోగక్షేమము విచారించి వస్తానని ధైర్యము చెప్పాను; అవ్వ నేను మాట్లాడుతున్నంతసేపు దగ్గర కూర్చుని వింటూనే వుంది.

అంతా విని, 'దాకావు కదూ! నేను చెప్పలా' అని సంతోషంగా అన్నది. ఆవిడ యేం చెప్పిందో అప్పుడు నాకు అర్థం కాలేదు.

'తాను చెప్పిందంతా అబద్ధమని నువ్వనుకుంటావేమోనని పాపం చాల యిదయ్యిందయ్యా!' అబద్ధమాడేందుకు, నీకేం కర్మమే తల్లీ! ? నీ కష్టం కళ్ళల్లో కనబడుతూ వుండలా ?' అని నేను సముదాయించా!

నాకు నవ్వు వచ్చింది 'నేను నమ్మాను. కాని అవ్వా! లోకము-అంటే నేను మెసిలే లోకము—యింత గుడ్డిదనుకోలేదు. ఇలాయిలా సంగతి మా స్నేహితులు కొందరితో అంటే, వాళ్ళలో

ఒక్కడూ నమ్మడేనుకున్నావ్? యెవడికి తోచిన మాట వాడేన్నాడు. అంతా మాసినట్టుగానే మాట్లాడారు. ఒకడు ఈ అమ్మాయి యేదో దొంగ యెత్తుమీద యిక్కడికి జేరిందన్నాడు! ఏ యెత్తు మీద యిక్కడ జేరినా నా దగ్గర బావురునే జేముంటో ఆ బాజమ్మలకు తెలియదు కనుకనా? ఇంకొకడు. ఈ అమ్మాయి తెనాలినుంచి వచ్చిన అమ్మాయన్ని అంచనా వేశాడు. తాను ఫలానా చోట చూశానన్నంత ఖండితంగా చెప్పాడు... నువ్వేం భయపడబోకమ్మా! వాళ్ళ తీరు చెప్పాను అంతే! నీ పుట్టింట్లో యిక్కడా అంతే. ఏమీ అరమరికలు పెట్టుకోవద్దు!' ఆ చిన్నది చాలా ధైర్యంగా, ప్రసన్నంగా, నాకేం దిగులులేదు అన్నా!' అని మాట అభయమిచ్చింది!

మేమిలా సాయిలా పోయిలాగా కబుర్లు చెప్పుకుంటుండగా మా స్నేహితులంతా సాక్షాత్కరించారు. వాళ్ళతో కలసి నేనూ రహదారి పట్టాను

'ఇంటికొచ్చిన బంధువులు వున్నారా వెళ్లారా?' అని ఒకడు యెకసెక్కెంగా ప్రస్తావన యెత్తుకున్నాడు. నేను యెంతో అపరాధం చేసిన వాడిలాగ 'వున్నారు-కులాసాగానే వున్నారు. కాని నిన్న నేను చెప్పింది అబద్ధం భాయ్!' అన్నాను, అంటూ నసిగాను. అంతటితో అందరి ముఖాల్లోకి ఒక్క పెట్టున యెండపొడ వచ్చింది. ఏ మూలానికి ఆ మొగము, 'నేను ఆ మాట చెప్పలేదూ?' అన్న ధీమా పోతూంది.

నేను యింకా మరీ అతి వినయంగా 'వాళ్లది హైద్రాబాదు కాదు-'

'అయితే తెనాలన్నమాటేగా?'

'కాదు యింకో నాలుగుబారలు అవతల...'

'అంటే?'

'కాశ్మీరం!'

అన్నిగొంతులూ యేకగ్రీవంగా 'ఆ!' అని అదిరిపడ్డాయి.

ఆ తరువాత వాళ్లు ఊకొట్టుతున్నంతసేపూ, అందరి కనుపులూ నిండేంత కథ అల్లి చెప్పాను. వాళ్ళు ఉబ్బితబ్బిబ్బైపోయినారు.

కాశ్మీర్! అనటంతోనే మా వాళ్ళందరిలో వున్న కవితాశక్తి ఒక్కసారి కళ్ళుకద్దింది. అందరూ ఆ భూతలం శ్రీనగరం లావణ్యాన్ని షాలిమర్ తారుణ్యాన్ని వెయ్యినోళ్ల సంకీర్తన చేశారు. నా ప్రతిష్ఠ ఒక్కమ్మడిగా కొండల పెట్టున పెరిగింది. మా యింటి తలనామకున్నది చేరువులో వున్న హైద్రాబాదుకు చెందిన అభాగిని కాదు, కాశ్మీరపు కాందిశీకురాలు!

ఆ చిన్నదాన్ని యింకా దగ్గరసా చూడాలని, యేవేవో కశలప్రశ్నలు చేయాలని, పలకరించాలని మా సావాసగాళ్ళందరు నన్ను మెడలు విరిచారు. కాని నేను వాళ్ళకు ఆ అవకాశము కల్గించలేనందులకు ఒక్కటే క్షమార్పణ చెప్పి ఒప్పించాను.

'ఒకేయ్ అబ్బాయిలూ! మనకు కాశ్మీరం పేరు చెప్పితే కవిత్వము పొంగిపొరలుతుంది. కాని ఆ చిన్నదానిదగ్గర ఆ మాట యెత్తితే కంపరమెత్తుతుంది. పడిన యమయాతలన్నీ కలికబారతాయి. ఇప్పుడేమీ పలుకరించొద్దు. అలాగే కాలక్షేపం చేయనీయండి. ఎన్నడన్నా వాళ్లకూ ఆ రాజ్యానికి మంచిరోజులు వస్తే; మనమంతా చుట్టపుచూపుగా వెళ్ళి కాశ్మీరమంతా కలయజిరిగి వద్దాము!'...

అవ్వతో యిలాయిలా జరిగిందని చెప్పాను; ఆవిడ అనుభవంగా నవ్వి 'అవున్నాయనా, మన వాళ్లకు దూరపుకొండలు నునుపు!' అన్న చూపు చూచింది.

అవ్వ, ఎంత ఘటికురాలంటే—

మా యిరుగూపొరుగు అంతా హిందూస్తానీ వాళ్లే; యే యింటికో వెళ్ళి, నిమిషంలో ఈ చిన్నదాని ఆదికి సరిపోయిన దుస్తులన్నీ ఏరి తీసుకొచ్చింది. 'నేను చెప్పినట్లు వినాలి తల్లీ!' అని నయాన అదలించి, వాటితో ముస్తాబు చేసింది.

సాయంకాలము మా స్నేహితులు, మామూలు వేళకు రాగానే, ఆ చిన్నది ఆ తీరు కనబడేటప్పటికల్లా, వాళ్ళు ఎంతో సంతోషంగా తెల్లబోయినారు. అవ్వ గడుసుతనానికి, మనసులో వేయి మొక్కులు మొక్కాను!

అప్పటికీ యిప్పటికీ, వాళ్ళకు ఆ చిన్నది కాశ్మీరపు పడుచే అని గట్టి నమ్మకము. ఈ నాడు నేను నిజం చెదన్నా వాళ్ళు నమ్మరు.

ఆ చిన్నదేమైంది? ఆ చిన్నవాడు యేమైనాడనా? ప్రశ్న?

ఇద్దరూ దక్షిణాదిని సుఖంగా వున్నారు యింతవరకూ.

ఆ వేళ జరిగిందేమంటే, పోలీసులు రోడ్ వాకబ్ చేయిస్తే వాళ్ల గొడవేదో వీడికర్థం కాక జవాబు చెప్పకుంటూ వూరుకున్నాడు. అది మొరాయింపు కింద జమకట్టి, సైగా వీడిబూట్లూ జాలు చూసి, వాళ్ళు పెట్టుకున్న యేవో కొండ గుర్తుల ప్రకారం వీణ్ణి కమ్యూనిస్టు కింద జమగట్టి జరజర లాక్కుపోయినారు. కాదని తేలిపోగానే, కథ సుఖంగా కంచి కెళ్ళింది.